ప్రజాశక్తి
మంగళవారం 14 మే 2024
8 పేజీలు



తిరుపతి చిత్తూరు

మండుటెండలో ఓటు వేసేందుకు క్యూలో మహిళలు

బ్యాలెట్ బ్యాక్సులతో చిత్తూరు ఎస్వీ సెట్‌కు చేరిన ఎన్నికల సిబ్బంది

చెదురుమదురు ఘటనలు మినహా

ఓ[ప్రా]టెత్తిన ఉత్సాహం

రాత్రి (10.30 వరకూ — తిరుపతి జిల్లా 18,63,980 76.51

సాయంత్రం (5గంటల వరకూ — చిత్తూరు జిల్లా 16,40,202 75.67

- ఉదయాన్నే పలుచోట్ల ఇవిఎంల మొరాయింపు
- చాలాచోట్ల రాత్రుల్లోనూ కొనసాగిన పోలింగ్
- గుడిపాలలో వైసిపి ఏజెంట్‌పై కత్తిపోట్లు
- కొన్నిచోట్ల వైసిపి, టిడిపి కవ్వింపులు
- రామచంద్రాపురం మండలంలో గాల్లోకి కాల్పులు
- సూళ్లూరుపేటలో వృద్ధ మహిళపై లాఠీ ప్రతాపం
- అభ్యర్థుల భవితవ్యం భద్రంగా 'ఈవిఎం'ల్లో..

తిరుపతిలో ఓటు హక్కు వినియోగించుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ దంపతులు

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన శాతం
తిరుపతి జిల్లా	**18,63,980**	**76.51**
1. చంద్రగిరి	3,15,159	78.24
2. శ్రీకాళహస్తి	2,48,536	79.03
3. వెంకటగిరి	2,43,582	79.96
4. తిరుపతి	3,02,503	62.56
5. సూళ్లూరుపేట	2,42,610	80.12
6. గూడూరు	2,45,205	76.30
7. సత్యవేడు	2,15,385	82.94
చిత్తూరు జిల్లాలో సాయంత్రం 5గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలు		
చిత్తూరు జిల్లా	**16,40,202**	**75.67**
1. కుప్పం	2,25,775	75.78
2. పలమనేరు	2,67,896	72.33
3. పూతలపట్టు	2,20,999	77.17
4. పుంగనూరు	2,38,868	74.09
5. చిత్తూరు	2,28,850	74.75
6. జీడీనెల్లూరు	2,04,949	79.90
7. నగరి	2,02,574	76.81

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, యంత్రాంగం

హమ్మయ్యా.. ఎట్టకేలకు సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగిసింది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో చెదురుమదురు ఘటనలు మినహా సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రామచంద్రాపురం మండలంలో గాల్లోకి కాల్పులు, నాయుడుపేట మండలంలో ఓ వృద్ధురాలిపై లాఠీ తగలడం, చిత్తూరు జిల్లా గుడిపాలలో వైసిపి ఏజెంట్ సురేష్‌పై టిడిపి నాయకులు కత్తిపోట్లకు పాల్పడటం జరిగింది. శ్రీకాళహస్తి నియోజవర్గంలో వైసిపి, టిడిపి కవ్వింపులు స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. తిరుపతిలో వైసిపి శ్రేణులు దొంగ ఓట్లు వేసే ప్రయత్నం చేయడంతో కూటమి నాయకులు అడ్డుకున్నారు. దొంగోట్లు వేయడానికి వచ్చిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొడ్డాపురం వీధిలో ఇద్దరికి దేహశుద్ధి చేశారు.

తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఓట్ల పండుగలా ఎన్నిక జరిగింది. ఎండల ప్రభావంతో ఉదయాన్నే 6 గంటలకే క్యూలైన్లలో ఓటర్లు కనిపించడం గమనార్హం. ఓటింగ్ ప్రారంభించే సమయానికే ఉదయం 7 గంటలకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో భారీ క్యూలైన్లు తలపించాయి. అయితే ఉదయం 9 గంటల పైన జరిగిన తీరు గమనిస్తే షామియానాలు పూర్తిస్థాయిలో వేయకపోవడం వల్ల చాలాచోట్ల మండుటెండలో ఓటర్లు అగచాట్లు పడ్డారు. కొన్నిచోట్ల కనీసం తాగునీటి వసతి కూడా లేకపోవడంతో అధికారులపై మండిపడ్డారు. వృద్ధులకు కనీసం ప్రత్యేక లైన్ లేకపోవడంతో మండుటెండలో నిలబడలేక చాలా చోట్ల ఇబ్బందులు పడటం కనిపించింది. సాయంత్రం 6 గంటలకల్లా ఓటింగ్ సమయం ముగియాల్సి ఉండగా, చాలాచోట్ల రాత్రుల్లోనూ కొనసాగింది. కొన్నిచోట్ల ఓటు వేయడానికి ఓటర్లు దాదాపు రెండు మూడు గంటలు క్యూలైన్లలో వేచి ఉండాల్సి రావడం గమనార్హం.

తిరుపతి బాలాజీ కాలనీ సర్కిల్ ఎస్వీ క్యాంపస్ స్కూల్లో జిల్లా ఎన్నికల అధికారి

2లో

గుడిపాలలో కత్తి గాయాలతో వైసిపి ఏజెంట్



ఓటు హక్కును వినియోగించుకున్న పెద్దిరెడ్డి కుటుంబం

ఓటు హక్కు వినియోగించుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుటుంబం

ఆసక్తి చూపిన ఓటర్లు

జిల్లాలో పెరిగిన ఓటింగ్ శాతం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్లు ఆసక్తి చూపారు. పోలింగ్ రోజైన సోమవారం ఉదయం ఆరు గంటల నుండీ ఓట్లు వేసేందుకు క్యూకట్టారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపించింది. మండుటెండల్లోనూ వృద్ధులు, మహిళలు, విభిన్న ప్రతిభావంతులు ఓటు వేసేందుకు వచ్చారు. ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందు ఓటర్లకు ఆసక్తి చూపడంతో జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాలో 55.4 శాతం పోలింగ్ శాతం నమోదైంది. మహిళా ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద మహిళా ఓటర్లు బారులుతీరి కనిపించారు.

సాయంత్రం ఐదు గంటలకు అధికారికంగా చిత్తూరు పార్లమెంట్ 74.93, పుంగనూరు 74.09, నగరి 76.81, జీడి నెల్లూరు 79.90, చిత్తూరు అసెంబ్లీ 74.75, పూతలపట్టు 77.17, పలమనేరు 72.33, కుప్పం 75.78 శాతం ఓట్లు పోలైయ్యాయి. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 75.67శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. సాయత్రం ఆరు గంటల వరకు ఓటర్లను పోలింగ్ బూత్‌ల్లోకి అనుమతించారు. క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు ఓటు వేసి అవకాశం కల్పించారు. ఎంత సమయమైనా సాయత్రం ఆరు గంటలలోపు పోలింగ్ బూత్‌లోకి వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఆరు గంటల తరువాత కూడా జిల్లాలోని అనేక పోలింగ్ బూత్‌లో ఓటర్లు క్యూలైన్లల్లో నిలబడ్డారు.

జిల్లాలోని ఏడు నియోజవర్గాలో 15,65,911 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 7,76,154, మహిళాఓటర్లు 7,93,682 మంది కాగా పుంగనూరు 2,38,868, నగరి 2,02,374, జీడీ నెల్లూరు 2,04,949, చిత్తూరు 2,02,850, పూతలపట్టు 2,20,999, పలమనేరు 2,67,896, కుప్పం 2,25,775 మంది ఓటర్లున్నారు. చిత్తూరు నియోజకవర్గం ప్రశాంత్ నగర్ 142 పోలింగ్ కేంద్రంలో 1,471 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 685, మహిళలు 782 మంది, ట్రాన్స్‌జెండర్స్ ముగ్గురు. సోమవారం జరిగిన పోలింగ్‌లో 555 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈపోలింగ్ బూత్‌లో పురుషుల కంటే అత్యధికంగా మహిళా ఓట్లు నమోదయ్యాయి.

(మొదటి పేజీ తరువాయి)

ఓ(పో)టెత్తిన ఉత్సాహం

చిత్తూరు జిల్లా ఎస్ఆర్‌పురంలో చంటి బిడ్డలతో ఓటు వేసేందుకు వెళుతున్న మహిళలు

నగరిలో ఓటు వేసిన మంత్రి రోజా కుటుంబం

తిరుపతి నగరంలోని దొడ్డాపురం వద్ద దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన యువకుల్ని పట్టుకున్న పోలీసులు

ప్రవీణ్‌కుమార్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. తిరుపతి అక్కారంపల్లి పోలింగ్ బూత్‌లో మున్సిపల్ కమిషనర్ అదితిసింగ్ ఓటు వేశారు. తిరుపతి టిడిపి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ మనవరాలు కీర్తితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. తిరుపతి 50వ డివిజన్ తిమ్మినాయుడుపాలెంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి ఓటు వేశారు. తిరుపతి ఆర్‌పిఐ ఎంపి అభ్యర్థి పి.అంజయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. చంద్రగిరిలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి ఓటు వేశారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ తుమ్మలగుంటలో ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చంద్రగిరి ఎంఎల్ఎ అభ్యర్థి మోహిత్‌రెడ్డి ఓటేశారు. పాకాల మండలం పులితివారిపల్లిలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి పులివర్తి వెంకట మణిప్రసాద్ ఓటేశారు. పుత్తూరు ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో నగరి కాంగ్రెస్ అభ్యర్థి పోచారెడ్డి రాకేష్‌రెడ్డి ఓటేశారు. నారాయణవనం మండలం భీమన్నచెరువు పోలింగ్‌కేంద్రంలో టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం ఓటేశారు. సూళ్లూరుపేట వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య తన కుటుంబంతోకలిసి కాదులూరులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. చిత్తూరు జిల్లా వి.కోట మండలం తోటకనుమలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి వెంకటేగౌడ దంపతులు ఓటు వేశారు. పూతలపట్టు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కలికిరి మురళీమోహన్ గొడుగుచింత గ్రామంలో ఓటు వేశారు. పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలంలోని కెలవాతిలో అమరనాథరెడ్డి కుటుంబం ఓటేసింది. నగరిలో ఆర్‌కె రోజా కుటుంబ సమేతంగా ఓటేశారు.

నాయుడుపేటలో గాయపడిన మహిళ

ఓటు హక్కును వినియోగించుకున్న పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథ రెడ్డి కుటుంబం

ఎన్నిక ప్రశాంతం

ప్రజాశక్తి- తిరుపతి

సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. తిరుపతి అసెంబ్లీ పరిధిలో సోమవారం రాత్రి 8 గంటల వరకు 1,85,528 ఓట్లతో 61.33 శాతం పోలింగ్ నమోదవగా, చంద్రగిరి నియోజకవర్గంలో 2,38,588 ఓట్లు పోలై 75.70 శాతం ఓటింగ్ నమోదవడం గమనార్హం.

వృద్ధులను ఓటు వేసేందుకు తరలిస్తూ..

తిరుపతి, చంద్రగిరి నియోజవర్గాల్లో అధికార పార్టీ నేతల దౌర్జన్యం, దొంగ ఓట్ల పోలింగ్‌కు తీవ్రయత్నాలు అడుగడుగునా చోటుచేసుకున్నాయి. పలు చోట్ల ఘర్షణలు, స్వల్పలాఠీచార్జి చోటుచేసుకోక తప్పలేదు. ఉదయం 6 గంటల నుంచీ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరినా మాక్‌పోలింగ్ అంటూ దాదాపు 45 నిమిషాలు నుంచి గంట పాటు సమయం వృథాగా గడిచిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. తిరుపతి రూరల్ మంగళం, సప్తగిరినగర్, రణధీర్‌పురం, తిరుమలనగర్, శెట్టిపల్లిలో ఇలా దాదాపు 7.15 వరకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమే కాలేదు. ఇక రణధీర్‌పురం, మంగళం, తిరుచానూరు, దామినేడు, పాడిపేటతో పాటు తిరుపతి నగరంలోని తిమ్మినాయుడుపాళెం, టీపీ ఏరియా, నగరంలోని బూత్‌నెంబర్లు 89, 131, 132, 133, 151, 193, 215, 216 ఇవిఎంలు మొరాయించాయి. తిరుపతిలోని సెవెన్స్ హిల్స్ హైస్కూల్, బూత్ నెంబరు 117, 118ల వద్ద ఇవిఎంలు పనిచేయకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ బూత్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరా ప్లగ్ కనెక్షన్ ఊడిపోవడంతో పలువరు ఓటర్లకు విద్యుత్ షాక్ కొట్టింది. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు , ఇతర మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సర్వర్ల మొరాయింపుతో దాదాపు ఉదయం 10-11 గంటలు అవుతున్నా ఓటర్లు గంటలు తరబడి బారులు తీరాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో టిపి ఏరియాలో పోలింగ్ బూత్ నెంబర్ 89 ప్రసాద్, సుబ్బారెడ్డి అనే వృద్దులు పోలింగ్ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఓటింగ్ వేయకుండానే వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తిరుపతి నగరంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ వద్ద దాదాపు 5 గంటల పాటు ఎండలోనే వేచిఉండాల్సి వచ్చింది. సత్యనారాయణ పురం సర్కిల్లో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఏర్పాటుచేసిన వైసిపి బ్యానర్‌పై సోషల్‌మీడియాలో తీవ్ర దుమారం రేకెత్తడంతో వాటిని తొలగిస్తూ జిల్లా కలెక్టర్ , రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. అయితే ఎస్టీవీ నగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తనసెల్‌ఫోన్‌తో పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లి వైసిపికి ఓటు వేస్తున్నట్లు తీసిన వీడియా తీవ్ర వివాదంగా మారింది. అలాగే జగన్మాత చర్చి పోలింగ్ కేంద్రం వద్ద దొంగోట్లు వేసేందుకు వచ్చిన 5 మందిని ఎన్‌డిఎ కూటమి నేతలు పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలింగ్ కేంద్రం 163,164లో కార్పొరేటర్ అనీష్ రాయల్ హల్చల్ చేస్తూ పెద్దఎత్తున దొంగ ఓట్లు వేయించేందుకు ప్రయత్నం చేశారు. రాయల్‌నగర్, సీకాం కాలేజీ బూత్ వద్ద మరో కార్పరేటర్ శేఖర్‌రెడ్డి కూటమి నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకుని అక్కడకు వెళ్లిన జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తనయుడిపై దాడికి యత్నించారు. అక్కడే ఉన్న టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వ్యక్తిగత సహాయకుడు రామకృష్ణను బయటకు నెట్టేశారు. అడ్డుకున్న సుగుణమ్మపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నగరంలోని పలుబూత్‌లను పర్యటిస్తూ నాలుగు ప్రాంతాల్లో దొంగ ఓట్లు వేస్తున్న వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కాలేజీ వద్ద పోలీసుల సహకారంతో దొంగోట్లు వేయిస్తున్నారన్న సమాచారంతో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్, కిరణ్‌రాయల్‌తో ఘర్షణకు దిగారు. దొడ్డాపురం పోలింగ్ బూత్‌లో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన ఇద్దరు యువకుల్ని సిఆర్‌పిఎఫ్ పోలీసులు చితకబాదడంతో స్పృహతప్పి పడిపోయాడు.

దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన వారిని అడ్డుకున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

గాయపడిన కార్యకర్తను పరామర్శిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్ మంగళం, సప్తగిరినగర్, ఆర్‌సి పురం, రావిళ్లవారి పల్లి, బ్రాహ్మణకాలువ, తిరుచానూరు, పాడిపేట, యోగిమల్లవరం, దామినేడు ప్రాంతాల్లో అధికార వైసిపి, టిడిపి నేతల మధ్య ఘర్షణ వాతావారం నెలకొంది. దీంతో ఇరు వర్గాలనూ చెదరగొట్టడానికి పోలీసులు స్వల్పలాఠీచార్జి చేశారు. తిరుచానూరు జెడ్పీ హైస్కూల్ , మంగళం ప్రాంతంలో ఆబ్‌సెంట్, షిఫ్ట్, డెత్ ఓట్లపై దుమారం రేగింది. పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా అక్కడికి చేరుకుని వైసిపి నేతలతో పాటు ఎన్నికల అధికారులను నిలదీసింది. దీనిపై ఎలక్షన్ కమిషనర్, ఆర్‌ఓకు ఫిర్యాదు చేసింది.

పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

రామిరెడ్డిపల్లిలో బాహాబాహీ

- టిడిపి , వైసిపి నేతల తీవ్ర గర్షణ
- రిగ్గింగ్ కు పాల్పడుతున్నారనీ పరస్పర ఆరోపణలు
- వైసీపీ అభ్యర్థి మోహిత్ కారుపై దాడి

ప్రజాశక్తి-తిరుపతి

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని రామిరెడ్డి పల్లెలో సోమవారం రాత్రి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారు అంటూ వైసిపి, టిడిపి నేతలు బాహాబాహికి దిగారు. పోలింగ్ బూత్‌లోనే పరస్పరదాడులకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. తమ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకోమని

తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దీంతో టిడిపి కార్యకర్తలు సైతం రెచ్చిపోయారు. రాళ్లతో విచక్షణ రహితంగా దాడులకు పాల్పడ్డారు. వైసిపి అభ్యర్థి మోహిత్ రెడ్డి కారు పైన రాళ్ల దాడి జరగడంతో వైసీపీ నేతలు పరస్పరదారులకు మరోసారి పాల్పడ్డారు. ఇరు వర్గాల దాడుల్లో మరో వాహనముకి నిప్పంటించడంతో పూర్తిగా కాలి బూడిదైంది. అయితే విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పెద్ద ఎత్తున పోలీసు బలగాలను రామిరెడ్డిపల్లికి పంపించి ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలీసులు లాఠీచార్జిలు ఇరువర్గాల కార్యకర్తలు గాయపడ్డారు. టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సైతం రామిరెడ్డిపల్లికు వెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ పోలీసులు అడ్డుకొని వివాదాన్ని సద్దుమనిగేలా చేశారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

- నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి -కార్వేటినగరం, వెదురుకుప్పం : రూ.54 వేలు విలువచేసే 432 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని నిందితుడ్ని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మి దుర్గయ్య తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో నిందితుడ్ని అరెస్టు చూపుతూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ చిత్తూరు అడిషినల్ ఎస్పీ సీ. సుబ్బరాజు ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో కార్వేటినగరం స్టేషన్ పరిధిలో అందిన ముందస్తు సమాచారం మేరకు వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపల్ల గ్రామ సమీపంలోని టాటా ఏస్ వాహనంలో మద్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా అందులో కర్ణాటకకు చెందిన 432 మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటి విలువ సుమారు రూ.54 వేలు ఉంటుందని అంచనా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో వాహనం డ్రైవర్ చొక్కా ప్రతాప్‌పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. వెదురుకుప్పం మండలంలోని గోవిందవారి పల్లి గ్రామానికి చెందిన మల్లిఖార్జున అక్రమ మంగా దాచి ఉంచిన 32 కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు నాగరాజు, భారతి హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ కార్తీక్, ఢిల్లీబాబు పలువురు పాల్గొన్నారు.

వెంకటగిరిలో పెరిగిన ఓటింగ్ శాతం

ప్రజాశక్తి-వెంకటగిరి: 2024 సార్వత్రిక ఎన్నికలు వెంకటగిరి నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిశాయి. కలువాయి, రాపూరు, సైదాపురం, డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మండుటెండను లెక్క చేయకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్లు బారులు తీరారు. ఇతర ప్రాంతాల నుండి ఉద్యోగ రీత్యా వెళ్లిన వారు సెలవులు పెట్టి ఈసారి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. సాయంత్రం 5గంటలకు 69.20 శాతం పోలింగ్ జరిగినట్లు రిటర్నింగ్ అధికారు తెలిపారు. వైసిపి, టిడిపి నాయకులు ఓటర్లకు తాయిలాలు ఇచ్చి తమ పార్టీ ఓట్లు వేయాలని వేడుకున్నారు.

బిఎన్ కండ్రిగలో 92 శాతం పోలింగ్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం బిఎన్ కండ్రిగలో సోమవారం పోలింగ్ ముగిసే సమయానికి 92 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

గూడూరులో

గూడూరు టౌన్ : గూడూరు నియోజక వర్గంలో 54.82 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ తెలిపారు. నియోజక వర్గంలో మొత్తం 2,45,385 మంది ఓటర్లు వుండగా సాయంత్రం 4 గంటలకు 1,34,421 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఇంకా రెండు గంటలు సమయం ఉండటంతో ఓటర్లు క్యూ లైన్లలో బారులు తీరారు. అరు గంటలకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో పట్టణ ఓటర్లు ఎక్కువ మంది ఓటింగ్ లో పాల్గొనడం విశేషం.

పుత్తూరులో ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటర్లు ఎన్నికల కేంద్రానికి వెళ్లి ఉదయం ఏడు గంటల నుంచి క్యూ లైన్‌లో నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎలాంటి గొడవలు లేకుండా బందో బస్తుతో పోలీసులు ఓటర్లకు భద్రత కల్పించారు. ఓటింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులు ఆర్కే రోజా పుత్తూరు లోని పలు చోట్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ నగరి, నింద్ర, విజయపురం ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎలాంటి గొడవలు లేకుండా చూడాలని వారు పోలీసులకు సూచించారు. ఆరు గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

నడవలేని ఓటరును పోలింగ్ స్టేషన్‌లోకి తీసుకెళుతున్న నాయకులు

ఓజిలిలో బారులు తీరిన ఓటర్లు

- ఓజిలి: ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. పలువురు ప్రముఖులు , అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓజిలి మండల పరిధిలోని 26 పంచాయతీల్లో 80 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలను ఎస్ఐ రవిబాబు పేర్కొన్నారు.

పోలింగ్ అధికారుల నిర్లక్ష్యం

- ఓ పక్క ఎండ.. మరోపక్క ఉక్కపోత - 6 గంటలకు గేటు మూసివేత.. వెను తిరిగిన ఓటర్లు

ప్రజాశక్తి - బాలాయపల్లి : పోలింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఓటర్లు 9 గంటల వరకు క్యూలో ఉండి ఉక్కపోతకు అవస్థలు పడుతూ ఎలాగైనా తమ ఓటును వినియోగించు కోవాలని ఓటర్లు ఉత్సాహంతో నిరీక్షించిన సంఘటన బాలాయపల్లి మండలంలోని కడగుంట గ్రామంలో సోమవారం నెలకొంది. ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవాలని ఉదయం 7 గంటలకు వచ్చి క్యూలో నిలబడుకుంటే రాత్రి 9 గంటల వరకు ఓటు కోసం క్యూలో నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని ఓటర్లు ఆవేదన వ్యక్తం చెందారు. ఈ సందర్భంగా ఓటర్లు మాట్లాడుతూ పోలింగ్ అధికారి నిర్లక్ష్యంతో ఒకరు బూతులోకి వెళ్లి ఓటు వినియోగించుకోవాలంటే అర్ధగంట పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు చంటి బిడ్డలతో వచ్చి క్యూలో ఉక్కపోతకు తట్టుకోలేక ఇంటికి వెళ్లారని తెలిపారు.

మండే ఎండలో ఓటర్లు

మండలంలోని కయ్యూరు పోలింగ్ కేంద్రంలో వసతులు లేకపోవడంతో ఓటర్లు మండే ఎండలో క్యూలో ఉండి తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. ఇక తమకు ఎటువంటి వసతులు కల్పించలేదని ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క ఉక్క పోత.. మరోపక్క మండే ఎండ.. కాళ్లు కాలుతున్నా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని క్యూలైన్లలో పలు గ్రామాల్లో నిలబడ్డారు.

మొరాయించిన ఈవీఎం ప్యాడ్లు

మండలంలోని నిడిగల్లు, గ్రామంలో ఈవీఎం ప్యాడ్లు మొరాయించడంతో సుమారు ఒక గంట పాటు ఓటర్ల క్యూలలోనే నిలబడి అవసర పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక కడగుంట గ్రామంలో పోలింగ్ అధికారులు నిర్లక్ష్యంతో రాత్రి 9 గంటల వరకు ఓటర్లు చీకటిలో ఉండి తమ ఓటు హక్కు ను వినియోగించుకున్న సంఘటన నెలకొంది.

పోలింగ్ కేంద్రాల్లోనే వాగ్వివాదాలు

మండలంలోని వెంగమాంబపురం,కయ్యూరు, సుబ్రహ్మణ్యం, యాచవరం, గ్రామాలలో టిడిపి నాయకులు, వైసిపి నాయకుల మధ్య చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవలు జరగకుండా సర్దుబాటు చేశారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాచకుడు

రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారి కనికాపురం గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు గోవిందస్వామి అనే యాచకుడు రోడ్డు పక్కన నడుస్తూ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో యాచకుడు గోవిందస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆసుపత్రికి తరలించారు. సంబంధిత విఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ కుల్లాయప్ప తెలిపారు.

బిఎన్ కండ్రిగలో క్యూ లైన్లలో నిరీక్షిస్తున్న ఓటర్లు

శ్రీకాళహస్తిలో భారీగా పోలింగ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల పోలింగ్ కు ఓటర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. తమకు మేలు చేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2.44 లక్షల ఓటర్లు ఉండగా సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 78 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. మరో 10

బారులు తీరిన ఓటర్లు

పోలింగ్ కేంద్రాల్లో సోమవారం రాత్రి వరకు పోలింగ్ జరగడంతో పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశం ఉందని రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఏఎం పుత్తూరు పోలింగ్ కేంద్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఊరందూరులో ఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి, కొణతనేరిలో ఇండియా ఫోరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొదుగుంట రాజేష్ నాయుడు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న బియ్యపు మధుసూదనరెడ్డి

పోలింగ్ సరళిని పరిశీలించిన గురుమూర్తి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని గాజులపెల్లూరు పోలింగ్ బూత్‌ను వైసిపి తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మద్దెల గురుమూర్తి, వైసీపీ సీనియర్ నేత, తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకుడు బీరేంద్ర వర్మ, రాకేష్ సోమవారం పరిశీలించారు. అప్పటి వరకు పోలైన ఓట్ల వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓ పోలింగ్ భూత్ లో ఓటు వేసిన యువకులతో సరదాగా ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
మంగళవారం 14 మే 2024


సీనియర్ ఓటర్లంతా కలిసి మాటామంతి

కుటుంబమంతా కలసి ఓటు వినియోగించుకున్న సందర్భం


తొలిసారి ఓటు వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేస్తున్న యువ ఓటర్లు

వెదురుకుప్పంలో మండే ఎండలో క్యూలైన్‌లో ఓటు వినియోగించుకొంటున్న మహిళలు

బ్యాలెట్లలో ఓటరు 'తీర్పు' భద్రం

చిత్తూరులో క్యూలైన్‌లో నిలుచుకొని ఓటు వినియోగించుకున్న జెసీ శ్రీనివాసులు

వైసీపీ, టిడిపి కార్యకర్తల కవ్వింపు

శ్రీకాళహస్తి : నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ భద్రత కరువవడంతో పలుచోట్ల వైసీపీ, టీడీపీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల ఎదుటే కవ్వింపులకు దిగారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి క్యూ లైన్లలో నిలబడ్డ ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారు. దీంతో చాలాచోట్ల వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య మాటలు యుద్ధం, వాగ్వాదం, తోపులాట, దాడులు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడు పల్లిలో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లాలని ప్రయత్నించిన ఓ టీడీపీ నేతపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారు. అదే మండలంలోని బసవన్నగుంటలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు అర్ధగంట పాటు పోలింగ్ ఆగిపోయింది. బోనుపల్లిలో భద్రతా లోపం కారణంగా వైసిపి, టిడిపి కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్దకు చొచ్చుకొని రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల బారికేడ్ విధానాన్ని పోలీసులు అమలు చేయకపోవడంతో ఈ పరిస్థితులు తలెత్తాయి. శ్రీకాళహస్తి మండలంలోని పుల్లారెడ్డి కండ్రిగలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరిశీలించారు. సుమారు 50 మందికి పైగా ఓటు వేసిన వ్యక్తులకు చేతి వేలిపై ఇంకు పెట్టలేదనీ, ఆ విషయాన్ని ఎన్నికల అధికారులే ఒప్పుకున్నారని మీడియా ముఖంగా తెలియజేశారు. దీన్ని బట్టి చూస్తే వారంతా దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నం చేసినట్లుగా తెలుస్తోందనీ, దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ప్రతి స్పందిస్తూ వైసీపీ సీనియర్ నేత, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఓటింగ్ సరళి చాలా ప్రశాంతంగా జరుగుతోందనీ, దీన్ని ఓర్వలేని సుధీర్ రెడ్డి దొంగ ఓట్ల నాటకం ఆడుతూ ప్రజల్ని, మీడియాని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో సమీపంలో ఉన్న టిడిపి కార్యకర్తలు జై సుధీర్ రెడ్డి అంటూ నినాదాలు చేయడంతో, ప్రతిగా వైసీపీ కార్యకర్తలు జై మధుసూదన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఒకరి వైపు ఒకరు కవ్వింపులకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరుపార్టీల కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న సుధీర్ రెడ్డి తిరిగి అదే పోలింగ్ కేద్రం వద్దకు చేరుకోవడంతో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీఐ నరసింహారావు ఇరు వర్గాలకు సర్దిచెప్పి అక్కడినుంచి పంపేశారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించకపోవడంతో మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. నీడ, నీరు సౌకర్యం లేక ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

బ్రాహ్మణ కాల్వలో
ఢిష్యుం..ఢిష్యుం

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం బ్రాహ్మణకాల్వ పోలింగ్ కేంద్రంలో వైసిపి, టిడిపి పోలింగ్ ఏజెంట్ల మధ్య వివాదం రాజుకుంది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఏజెంట్ల మధ్య చెలరేగిన వివాదం తిమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ వర్గీయులు బ్రాహ్మణకాల్వకు చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు ఘర్షణ వాతావరణాన్ని అదుపు చేయడానికి లాఠీఛార్జీ చేశారు. ఎంతకీ ఘర్షణ వాతావరణం చల్లబడక పోవడంతో పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వర్తిస్తున్న బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ తుపాకీలో నాలుగు బుల్లెట్లను గాల్లోకి కాల్చారు. దీంతో భయపడిన ఇరు గ్రూపులు చెల్లాచెదురయ్యారు. విషయం తెలుసుకున్న చంద్రగిరి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బ్రాహ్మణకాల్వ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని బెదిరింపులకు దిగారని టిడిపి ఆరోపించింది. చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని ఘటనా స్థలంలో విచారించారు. ఈ వ్యవహారంపై ఎస్ఐ చిరంజీవిని వివరణ కోరగా ఏ పార్టీ వారూ తమకు ఫిర్యాదు ఇవ్వలేదని చెప్పడం గమనార్హం.

శ్రీకాళహస్తిలో పోలీసులతో వాదిస్తున్న బొజ్జల సుధీర్

రాత్రి వరకూ కొనసాగిన పోలింగ్

వీకోటలో పోలింగ్ స్టేషన్ వద్ద బారులు తీరిన ఓటర్లు

ఓటు వేస్తున్న చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్

ప్రజాశక్తి - తిరుపతి, తిరుపతి (మంగళం)

ఎటువంటి రీ పోలింగ్ లేకుండా సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఆదివారం ఉదయం 6 గంటలకు వెళ్లిన ఎన్నికల సిబ్బంది సోమవారం రాత్రి 12 గంటల వరకూ విధుల్లోనే ఉన్నారు. ఎండ వేడికి వారి తిప్పలు వర్ణనాతీతం. చాలాచోట్ల భోజన వసతి సరిగ్గా లేకపోవడంతో ఉన్నవాటితోనే సర్దుబాటు చేసుకుని విధులను నిర్విఘ్నంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాముకల్లా ఈవిఎంలన్నీ భద్రంగా కౌంటింగ్ కేంద్రాల వద్దకు బందోబస్తు నడుమ చేరిపోయాయి. అభ్యర్థుల భవిష్యత్ ఎలా ఉందన్నది బ్యాలెట్ బాక్సుల్లో భద్రంగా ఉంది. అయితే దాదాపు 20 రోజుల పాటు ఫలితాల కోసం అభ్యర్థులు నిరీక్షించక తప్పదు. పలమనేరు వైసిపి అభ్యర్థి వెంకటేగౌడ ఎన్నికల టెన్షన్ పక్కన పెట్టి సాయంత్రం క్రికెట్ గ్రౌండ్‌లో కనిపించారు. మిగిలిన అభ్యర్థులు ఓటింగ్ సరళిని బట్టి లెక్కలు వేసుకోవడంతో తలమునకలయ్యారు.

వృద్ధురాలి తలకు గాయం

సూళ్లూరుపేట: నియోజక వర్గం నాయుడు పేట మండలం అన్నమేడు గ్రామంలో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ తలెత్తింది. అక్కడే విధుల్లో ఉన్న ఎస్ఐ గోపీనాథ్ వారిపై లాఠీఛార్జి చేశారు. ఇదే సమయంలో జులేఖాబి (70) ఇంటి బయట కూర్చుని ఉండగా ఎస్ఐ లాఠీ ఆమె తలను బలంగా తాకింది. తలకు బలమైన గాయం కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

బత్తలవల్లంలో ఛాలెంజ్ ఓటు

వరదయ్యపాలెం: మండలం బత్తలవల్లంలో ఉదయాన్నే ఓటు వేయడానికి నాగమ్మ స్లిప్ తీసుకుని వచ్చింది. అయితే అప్పటికే ఆమె ఓటును వేరేవారు వేసేశారు. దీంతో అధికారులను ఆమె నిలదీసింది. సాయంత్రం మళ్లీ వచ్చి అధికారుల సాయంతో ఛాలెంజ్ ఓటు వేశారు.

చెరివి గ్రామంలో విద్యుత్ షాక్

సత్యవేడు : సత్యవేడు మండలం చెరివి 231 పోలింగ్ కేంద్రంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల్లో అపశృతి చోటు చేసుకుంది. ఓటర్లు క్యూలైన్‌లో బారులు తీరిన సమయంలో పక్కనే గోడకు ఉన్న వైర్‌ను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో ఓటర్లు భయభ్రాంతులకు గురై చెల్లాచెదురయ్యారు. పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. రేకుల షెడ్డులో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చిల్లకూరులో
ఉద్రిక్తత

చిల్లకూరు : మండల కేంద్రమైన చిల్లకూరు దర్గా బడి సెంటర్ పోలింగ్ కేంద్రం వద్ద, జడ్‌పి హైస్కూలు పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో దాదాపు 500 మంది ఓటర్లు ఓటు వేయకుండా ఇబ్బంది పడ్డారు. అర్ధగంటసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్ఆర్‌సిపి గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళి, టిడిపి అభ్యర్థి పాశం సునీల్‌కుమార్ మధ్య పోలింగ్ బూత్‌ల వద్ద ప్రచారం విషయమై వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది.

చిల్లకూరులో ఉద్రిక్తత వాతావరణం


బత్తలవల్లంలో ఛాలెంజ్ ఓటు వేసిన మహిళ

ఓటు వేయించేందుకు వృద్ధురాలిని తీసుకెళుతున్న స్థానికులు

ఓటు వేసిన ఆర్‌పిఐ వ్యవస్థాపకులు అంజయ్య

ఓటు వేసిన తిరుపతి నగర పాలక కమిషనర్ అదితి సింగ్

ఓటు వేసిన చిత్తూరు నగర పాలక కమిషనర్ డాక్టర్ అరుణ

పుంగనూరులో ప్రశాంతంగా పోలింగ్

పుంగనూరు: నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పెద్దిరెడ్డి నియోజకవర్గంలో ఎక్కువ గొడవలు జరిగే అవకాశం ఉందని పెద్దఎత్తున చర్చ నడిచినా, ఎన్నికల కమిషన్ జాగ్రత్తలతో ప్రశాంతంగానే పోలింగ్ జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సోమవారం ఉదయం నుండి ఓటర్లు ఓటు వేయడానికి బారులు తీరారు. అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించాయి. మండలంలోని నెక్కుంది గ్రామపంచాయతీలు మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాత ఈవీఎంలు మొరాయించాయి. గంటపాటు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరడంతో ఎండ తీవ్రతతో ఉండగా వాటర్ బాటిళ్లను అందించారు. మున్సిపల్ పరిధిలో లేనర్డ్ స్కూల్ లో వై సి పి దొంగ ఓట్లు వేస్తున్నారని టిడిపి ఆరోపించింది. పట్టణంలోని నగరి ప్యాలెస్ కాంపౌండ్ లోని పోలింగ్ కేంద్రాలు 32, 37 ఈవీఎంలు మొరాయింపుతో క్యూ లైన్ లోని ఓటర్లు కొంతమేర ఇబ్బందులు పడ్డారు. వద్దులకు ట్రై సైకిల్ ద్వారా పోలింగ్ కేంద్రంలోని తీసుకెళ్లి ఓట్లు వేయించారు. నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో ఈవీఎంలు స్లోగా ఉండడంతో పోలింగ్ ఆలస్యం అయ్యింది. రాత్రి 10 వరకు పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి.

తిరుపతిలో దొంగోట్ల ఎఫెక్ట్

దొంగోట్లు వేసేందుకు వచ్చిన యువకులను అదుపులోకి తీసుకున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు

తిరుపతి (మంగళం) : తిరుపతిలో పలుచోట్ల ఉదయాన్నే ఈవిఎంలు మొరాయించాయి. దొంగోట్ల ప్రభావం ఎక్కువగా కనిపించింది. పోలింగ్ బూత్‌లోకి ఓ ఓటర్ సెల్‌ఫోన్ తీసుకెళ్లడంతో గోప్యతను పాటించలేదని కూటమి నేతలు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. పోలింగ్ కేంద్రాలు 163, 164ల్లో వైసిపి కార్పొరేటర్ అని హల్‌చల్ చేస్తున్నారని టిడిపి నేతలు తెలిపారు. జగన్మాత చర్చి సమీపంలోని పోలింగ్‌కేంద్రంలో ఐదుగురు దొంగ ఓటర్లను గుర్తించి కూటమి నాయకులు పోలీసులకు అప్పగించారు. తిరుపతి సత్యనారాయణపురం పరిధిలో పొలిటికల్ బ్యానర్‌పై వచ్చిన వార్తపై యంత్రాంగం స్పందించింది. సదరు బ్యానర్‌ను తొలగించారు. అదే సర్కిల్ వద్ద వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి ఎన్నికల కోడ్ ఉల్లంఘించడం ఆరోపణలకు తావిచ్చింది.

– తిరుపతి సీకాం కాలేజీలోని 250 బూత్ వద్ద ఆరణి జగన్‌పై కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి దౌర్జన్యంచేశారని తెలుస్తోంది. దొంగోట్లు వేస్తున్నారని సమాచారం రావడంతో బూత్‌వద్దకు వెళ్లిన జగన్‌ను శేఖర్‌రెడ్డి అడ్డుకున్నారు. ఘటనా స్థలానికి చేరుకన్న మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, సుగుణమ్మ అనుచరుడు రామకృష్ణను శేఖర్‌రెడ్డి తోసేశారు. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

చాలాచోట్ల పనిచేయని ఈవిఎంలు

తిరుపతి సెవెన్‌హిల్స్ హైస్కూల్లో 117 బూత్‌లో ఉదయం 7 నుంచి 8 వరకూ ఈవిఎం పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. 6.30కే బూత్ వద్దకు చేరుకున్నవారిలో తీవ్ర అసహనం నెలకొంది. బూత్ నంబర్ 117లో సిసి కెమెరాకు ఏర్పాటు చేసిన ప్లగ్ విరిగిపోయి పలువురు ఓటర్లకు షాక్ కొట్టడంతో సంబంధిత సిబ్బందికి సమాచారం ఇచ్చారు. తిరుపతి రూరల్ పాడిపేట వద్ద ఈవిఎంలు కొద్దిసేపు మొరాయించాయి. తిరుపతి అంబేద్కర్ లా కళాశాలలోని 131, 132 కేంద్రాల్లో మొరాయించిన సర్వర్లు. నాగలాపురం మండలం వజ్రవారికండ్రిగలోనూ, బిఎన్ కండ్రిగ మండలం తలారవేటు పంచాయతీలో మొరాయించాయి. బీపీ, సుగర్ ఉన్నవారు ఇబ్బందులు పడ్డారు. వరదయ్యపాళెం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ 59, 60లలో, మండలంలోని అంబూదరు, కళత్తూరు గ్రామాల్లోనూ ఈవిఎంలు పనిచేయలేదు. అధికారులు సరిగ్గా స్పందించలేదని ఓటర్లు వాపోయారు.

– సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట డిగ్రీ కాలేజీ బూత్‌నంబర్ 58లో ఈవిఎం మధ్యాహ్నం వరకూ పనిచేయకపోవడంతో సాయంత్రం వరకూ ఓటర్లు బారులు తీరారు.

ఓటెత్తిన మహిళా ఓటర్లు, క్యూ లైన్లో బారులు తీరిన దృశ్యం

చినుకులతో చిగురిస్తున్న ఆశలు

సేద్యాలకు సిద్ధమవుతున్న రైతులు - ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడతాయనే ఆశ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

గత ఏడాది సకాలంలో వర్షాలు పడక ఖరీఫ్ సాగు చాలా వరకు తగ్గిపోయింది. ప్రస్తుతం వాతాపరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో అక్కడక్కడ చినుకులు పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తమ పొలాలను సాగుకు సిద్ధం చేసేందుకు సేద్యం పనులు మొదలెట్టారు. వేసవి ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో చినుకులు పడడంతో అన్నదాతల్లో పంటల సాగు పట్ల ఆశలు చిగురిస్తున్నాయి. వర్షాలు సకాలంలో పడుతాయనే సంతోషంలో పొలాలను సిద్ధం చేస్తున్నారు. వేసవి దుక్కులపై దృష్టి సారిస్తున్నారు. ఈ దుక్కులే ఏడాది పొడవునా వివిధ రకాల పంటలకు దోహదపడతాయని రైతులు చెబుతున్నారు. రైతుకు వేసవి దుక్కులు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. మార్చి వరకు శ్రమించిన రైతులు తొలకరి చినుకుల కోసం ఎదురు చూడడం పరిపాటి. ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి దుక్కులపై అన్నదాతలు సమాలోచనలు జరుపుతున్నారు. ఇప్పటికే వేసవి 35 శాతం కాలం గడిచింది. మరో 65 శాతం గడిస్తే ఊరట కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. సాధారణంగా మే నెలలో అకాల వర్షాలు వస్తే రైతుకు ఊరటనిస్తుంది. బహాశా మే నెల 15వ తేదీ నుంచి రైతుకు కొంత ఉపశమనం లభిస్తుంది. ఇక సాధారణంగా జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు రావాల్సి ఉంది. వీటినే తొలకరి లేదా ముంగారి చినుకులు అంటారు. గత కొంత కాలంగా నైరుతి రుతుపవనాలు గతి తప్పాయని రైతులు చెబుతున్నారు. జూన్ మొదటి వారంలో రావాల్సిన రుతుపవనాలు కాస్తా ఆలస్యంగా ప్రవేశిస్తున్నాయి. దీని వల్ల రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ లోపు ఏదైనా అకాల వర్షాలు వచ్చి వాతావరణం కాస్త చల్లబడితే రైతులు వేసవి సేద్యాలకు ఉపక్రమించే అవకాశం ఉంది. వేసవి దుక్కులు రైతుకు ఏడాది పొడవునా సాగు చేసే పంటలకు మిక్కిలి ఉపకరిస్తాయని రైతులు చెబుతున్నారు. వేసవిలో దుక్కులు లోతుగా చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దీని పల్ల లోపల దాగి ఉండే క్రిమికీటకాలు బయటకు వచ్చి ఎండలకు చనిపోతాయి. తద్వారా కలుపు నివారణ సమస్య తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. అలాగే భూమిని ఏటవాలుగా దున్నడం వల్ల వర్షపు నీరు లోపలికి ఇంకిపోతుంది. తద్వారా వర్షాలు తక్కువ పడిన సమయంలో పైరు కాస్త నిలదొక్కుకుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామ క్రమంలో నైరుతి రుతుపవనాల వల్ల మెండుగా వర్షాలు వస్తే రైతులు ఏరువాక సేద్యాలు సాగిస్తారు. అనంతరం ఖరీఫ్ దిశగా సాగించే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కాగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికి ముందే ప్రభుత్వం కూడా రాయితీ విత్తన కాయలను అందించాల్సి ఉంది. వీటితోపాటు ఎరువులను కూడా కనీసం 50శాతం రాయితీపై అందిస్తే రైతులు కాస్త ఊపిరి పీల్చుకుంటారు. ఏది ఏమైనా ఈ ఏడాది పంటలు సాగు చేసే రైతులకు ప్రకృతి అన్ని విధాలా కరుణించాలని ఆశిద్దాం.

ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

డిఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దొంగ ఓట్లను అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాశక్తి - వేంపల్లె

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వేంపల్లెలోని 242 బూత్‌లో సైకిలింగ్ పద్ధతిలో దొంగ ఓట్లు వేస్తుండడంతో కాంగ్రెస్, టిడిపి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్ అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి అడ్డుకున్నారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో మెయిన్ బజార్‌లో ఉన్న ఉర్దూ పాఠశాలలోని 242 బూత్‌లో వైసిపి నేతలు సైకిలింగ్ పద్ధతిలో ఓట్లు వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీ, టిడిపి శ్రేణులు సైకిలింగ్‌పై పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే డిఎస్‌పి అక్కడికి చేరుకొని దొంగ ఓట్లు సైకిలింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నారు. సైకిలింగ్ కింద వైసిపి నేతలు దొంగ ఓట్లు వేసుకోవడం శోచనీయమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఇలా పాల్పడడం మంచి పద్ధతి కాదని కాంగ్రెసు అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి అన్నారు. దొంగ ఓట్లు వేసుకోనేందుకు వైసిపి నేతలు చేసిన ప్రయత్నం ఫలించలేదని చెప్పారు.

సిబిఎస్ఇ ఫలితాల్లో ఐడిపిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

సిబిఎస్ఇ విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ఐడిపిఎస్ విద్యార్థులు వందశాతం ఫలితాలతో తమ సత్తా చాటారని పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి తెలిపారు. 500కుపైగా మార్కులు 9 మందికిరాగా వారిలో షేక్ అసిఫా(553), పి. యషితరెడ్డి(538), ఇఎస్ షేక్ మహమ్మద్ అఫ్నాన్(522), యన్.తన్యసాయి మహేశ్వరరెడ్డి(518), ఎంఎ వెంకటహర్ష వర్ధన్(517) మార్కులతో మొదటి ఐదు స్థానాల్లో నిలిచారని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ వి.లోహిత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల తొలి ఫలితాలలోనే ఇలా ముందంజలో నిలవడం చాలా సంతోషకరమన్నారు. జీవితంలో మరింత పైస్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆశించారు. ప్రిన్సిపల్ బి.రవీంద్ర విద్యార్థుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపి నాయకుడి బొలెరో వాహనం దగ్ధం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత వైసిపి నాయకుడు రమణయ్యకు చెందిన బొలెరో వాహనాన్ని టిడిపి నాయకులు పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. ఖాదర్‌పల్లెకు చెందిన పరారీలో ఉన్న టిడిపి నాయకులు రమణయ్యకు ఫోన్ చేసి బెదిరించారని తెలిపారు. బాధితుడు రమణయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేశారు. ముందస్తు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

అధ్వానంగా రోడ్లు.. రాకపోకలకు ఇబ్బందులు

సిమెంట్ రోడ్డు లేని కాలనీ

ప్రధాన రహదారి వెంబడి ప్రవహిస్తున్న మురుగునీరు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ నుండి కడప రోడ్డులోని సాయిబాబా గుడి వరకు ఉన్న రోడ్డు, ఈ ప్రాంతంలో ఉన్న కాలనీలు అధ్వానంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో అధికంగా సంచార జాతికి చెందిన ప్రజలు, ఎస్సీలు నివాసం ఉంటున్నారు. ఇప్పటికీ ఈ కాలనీలలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయక పోవడంతో మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహ దారి వెంబడి సిమెంట్ రోడ్డు ఉన్నప్పటికీ ఎక్కువ ప్రాం తాల్లో ఎత్తుతగ్గులు ఉండడంతో నీరు అధికంగా నిలు స్తోంది. అంతేకాకుండా ప్రధాన రోడ్డు వెంబడి డ్రయినేజీ లేకపోవడంతో 8నీరు అధికంగా సిమెంట్ రోడ్డుపై పారు తోంది. ఈ రోడ్డు పక్కనే ఉన్న ప్రధాన కాలువలో డ్రయినేజీ నీరు ప్రవహిస్తూ అధ్వానంగా ఉంది. ఈ కాలువను ఆధు నీకరణ చేయడంలో మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. వర్షాకాలంలో చెరువు నీరు అధికంగా ప్రవహిస్తూ కాలనీలలో నీరు వస్తోంది. కాలువ వెంబడి ఆక్రమణలు ఎక్కువయ్యాయి. వీటిని పరిరక్షించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. మున్సిపాలిటీ ఏర్పడి తొమ్మిదేళ్లు అయినప్పటికీ ప్రధాన మార్గమైన రోడ్డును అభివృద్ధి చేయడంలో అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా ప్రత్యేక నిధులను వెచ్చించి మార్కెట్ నుండి కడప రోడ్డును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దారులు ఇలా.. రాకపోకలు సాగించేదెలా..!

ఖాజీపేట : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా కనీస సదుపాయాలు మాత్రం సమకూరడంలేదు. గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు కష్టాలు పడుతున్నారు. మండలం పరిధిలోని దుంపలగట్టు అంకాలమ్మ అమ్మవారి ఆలయం నుంచి పాటిమీద పల్లె వరకు వెళ్లే మార్గమంతా బాగా దెబ్బతింది. తారు రోడ్డుపై కంకరపైకి తేలడంతో ప్రజలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు కరువయ్యాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులకు నోచుకోని దారి

గాలులకు నేలకొరిగిన అరటి చెట్లు

పులివెందుల టౌన్ : గాలుల బీభత్సంతో అరటి చెట్లు నేలకొరిగాయి. సోమవారం సాయంత్రం ఈదురు గాలి, ఉరుములు, మెరుపులతో మండలంలోని ఇ.కొత్తపల్లి పంచాయతీ పరిధిలో గెల దశలో ఉన్న అరటి పంట నేలకొరిగింది. పంట తీవ్రంగా దెబ్బతింది. రైతు రామయ్యకు చెందిన 4.5 ఎకరాలు గెల దశలో ఉన్న అరటిపంట పూర్తిగా దెబ్బతింది. సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. అరటి ధరలు ఆశాజనకంగా ఉండడంతో పంట కూడా బాగా ఉండడం వల్ల మంచి దిగుబడి వస్తుందన్న సమయంలో అకాల గాలులు వల్ల చేతికి వస్తుందన్న పంట నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపి నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని రైతు కోరుతున్నాడు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

పోలింగ్ సరళిని పరిశీలించిన కృపా లక్ష్మి

ప్రజాశక్తి -వెదురుకుప్పం వెదురుకుప్పం మండలం పెరుమాళ్ల పల్లి బూత్ నెంబర్ 171 లో గంగాధర నెల్లూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మీ పరిశీలించారు. ఓటింగ్ సరళి ఎలా కొనసాగుతోంది? అని మండల ఎన్నికల అధికారిని అడిగి తెలుసు కున్నారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, ఆనంద రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పూతలపట్టులో 77.17 శాతం ఓట్ల నమోదు

ప్రజాశక్తి-పూతలపట్టు: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పూతలపట్టు నియోజకవర్గంలో 77.17 శాతం ఓట్ల నమోదు అయినట్లు ఎన్నికల అధికారి చిన్నయ్య తెలిపారు. చెదురు ముదురు గొడవలతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన నాయకులకు ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యాదమరిలో ఉద్రిక్తత

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: పూతలపట్టు నియోజకవర్గం యాదమరి పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి , వైసిపి కార్యకర్తల మధ్య కత్తుల దాడి చోటుచేసుకుంది. ఒక గ్రూపు మరో గ్రూపు పై కర్రలతో దాడి చేయడంతో టిడిపి నాయకులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్సలు అందిస్తున్నారు. యాదమరి మండలం 14 కండ్రిగ ముస్లిం వాడలో ఉన్న ఎన్నికల బూతులో 25 దొంగ ఓట్లను వేయాలని వైసిపి నాయకులు పట్టు పట్టారు. కానీ టిడిపి నాయకులు అభ్యంతరం చెప్పడంతో 50 మంది వైసీపీ నాయకులు కలిసి పదిమంది టీడీపీ నాయకులపై కత్తులతో, రాడ్లతో దాడి చేశారని టీడీపీ నేతలు ఆరోపించారు. ఈ దాడిలో గాయపడ్డ క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆ పోలింగ్ కేంద్రంలో అత్యధికం మహిళా ఓటర్లే

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : ఆ పోలింగ్ కేంద్రంలో అత్యధిక మంది మహిళల ఓటర్లేనని నగర పాలక సంస్థ కమిషనర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏఆర్ ఓ డాక్టర్ జె అరుణ పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల 2024 లో భాగంగా సోమవారం పోలింగ్ నిర్వహణ అనంతరం ఆమె మాట్లాడు తూ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం, మున్సిపల్ కార్పొరే షన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ 142 పోలింగ్ కేంద్ర పరిధిలో అత్యధిక శాతం మంది మహిళా ఓటర్లేనని, మొత్తం ఓటర్లు 1471 అందులో పురుషులు 685 మంది, మహిళలు 782 మంది, థర్డ్ జండర్స్ ముగ్గురు, అందులో 555 అత్యధిక శాతం మంది మహిళలు పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించు కున్నా రన్నారు. ఆ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పి ఓ,ఏ పిఓ, ఓపిఓలు, పోలీసులూ అంత మహిళా సిబ్బందే ఆ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించారని తెలిపారు.

పోలింగ్ విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది

ఓటుహక్కు వినియోగించుకున్న 'నల్లారి' కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని పలువురు నాయకులు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. 2024 సార్వత్రిక సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పతేగడ పంచాయతీ నగిరిపల్లిలో తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆగా మొహిద్దీన్ పల్లవోలు పంచాయతీ గడికప్పలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ కమిషన చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్ మహల్‌లో తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మొరాయించిన ఇవిఎంలు

- ఓటర్లకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని ఉర్దూ హైస్కూల్ నందు 167,168 పోలింగ్ బూతుల్లో ఈవీఎం మిషన్లు కొద్దిసేపు మొరాయించాయి. దీంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రెండుసార్లు ఇవి ఎంలకు బ్యాటరీలు మార్చిన కూడా పనిచే యకపోవడంతో గంటసేపు పైగా వేచి చూసి చాలామంది ఓటర్లు వెనుతి రిగిపోయారు. సాయంత్రం 6 గంటలకు 167 పోలింగ్ బూత్‌లో 74 శాతం,168 పోలింగ్ బూత్‌నందు 73 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. **పెద్దమండ్యం :** మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 31 పోలింగ్ కేంద్రాల్లో 28 వేల 250 మంది ఓటర్లు ఉన్నారు. 80 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఏడాది వెబ్ కెమెరాలో ఏర్పాటు చేయడం వల్ల ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. ఇవిఎంలు మొరాయించడం తో పోలింగ్ ఆలస్యమైంది. బండమీదపల్లి పంచాయతీ తం `కపల్లి, సిద్దవారం పంచాయితీ కోటగుట్టపల్లి, పెద్ద మండ్యం పంచాయితీ రెడ్డివారిపల్లి, శివపురం, బండ్రేవు, కలిచెర్ల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఓటర్లు బారులు తీరారు. ఎలాంటి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

పూతలపట్టులో బారులు తీరిన ఓటర్లు

వైసిపి నాయకునికి గాయాలు..

ప్రజాశక్తి - పూతల పట్టు: మండలంలోని వేటపల్లె గ్రామంలో టిడిపి ,నాయకులు వైసిపి నాయకుడి పై దాడికి దిగి తలపై గాయపరిచారు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంగారుపల్లె పోలింగ్ కేంద్రంలో వైసిపి ఏజెంట్ పై టిడిపి నాయకులు దాడికి దిగారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకోవడంతో గొడవలు కాస్త సద్దుమణిగాయి.

బారులు తీరిన ఓటర్లు

ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఓట్లు వేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడం గమనార్హం. సాయంత్రం 6 దాటిన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.

వెదురుకుప్పంలో ఓటు వేసిన పోటుగారి భాస్కర్

ప్రజాశక్తి - వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లి లో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, వెదురుకుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందుకూరి హుమేష్ వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లిలో సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలంలోని ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సోమవారం బారులు తీరారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ కండిగ దళితవాడ పోలింగ్ కు 85 సంవత్సరాలు వృద్ధురాలు మునెమ్మ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకుంది.

ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం : మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సోమవారం రాత్రి 9 గంటల వరకు 85 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని తహశీల్దారు ధోని ఆల్బ్రెడ్ అన్నారు. మండలంలో ఆరు పోలింగ్ సెంటర్లకు మొదట ఈవీఎంలు మొరాయించడంతో సంబంధిత అధికారులు వెను వెంటనే సమస్యలను పరిష్కరించి ఓటర్లకు ఇబ్బంది లేకుండా చేయడంతో మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు. ముద్దికుప్పం, కటికపల్లి పోలింగ్ సెంటర్లలో ఈవీఎంలు మొరాయించడంతో రాత్రి తొమ్మిది వరకు ఓటర్లు ఓట్లను సద్వినియోగం చేసుకున్నారు. అక్కడక్కడ చిన్నచిన్న చెదురు మదురు సంఘటనలు జరిగినా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఎస్ఐ రాజకుల్లయప్ప ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు బందోబస్తు ఏర్పాటు చేశారు.

చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు, మూడు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గ ఆర్ఓ సి.హరిప్రసాద్ పర్యవేక్షణలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని 260 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి ఉదయం 7 గంటల నుంచే బారులు తీరి నిలుచున్నారు. మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని సమస్యాత్మక నియోజకవర్గంగా గుర్తించిన ఎన్నికల సంఘం 160 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాంలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అల్లర్లకు అవకాశం ఇవ్వకుండా వివిధ పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు నియమించారు. మదనపల్లి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లిలో, పెంచిపాడు రోడ్డు నందుగల రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూల్‌లో పోలింగ్ స్టేషన్లో టిడిపి, వైసిపి నాయకులు మధ్య తోపులాట జరిగింది.మదనపల్లి పట్టణంలోనే మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ చేసిన సమీపంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులు పై దాడికి దిగే ప్రయత్నం జరిగింది. రామారావుకాలనీ వద్ద గల పోలింగ్ స్టేషన్లో ఓ వ్యక్తి ఏజెంట్ నని ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండానా పోలింగ్ స్టేషన్‌లోకి వెళ తుండడంతో కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా భార్య గుల్జార్ బేగం అభ్యంతరం తెలపడంతో పోలీసులు అతన్ని బయటకు పంపారు. **రాయచోటి :** రాయచోటి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు పశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రము 6 గంటలకు ముగిసింది.73.64 శాతం మంది ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో చెదురు ముదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి రామాపురం మండలం శుద్ధమలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్‌లో వైసిపి అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చిన్నమండెం మండలం పడవ ఎటికోన బోడిరెడ్డిగారిపల్లెలో ఓటు హక్కును విని యోగించుకున్నారు.

లక్కిరెడ్డిపల్లిలో క్యూలో నిల్చున్న ఓటర్లు

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి పోలింగ్ కేంద్రం సమీపంలో టిడిపి వాహనాలపై వైసీపీ నాయకులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్‌పి హేమావతి, డిఎస్‌పి శ్రీధర్‌బాబు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు. **రామాపురం:** మండలంలో 13 గ్రామపంచాయతీ పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసులు శాంతిభద్రతలు పర్యవేక్షణలో తీసుకున్నారు. మండలంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్దకు ఐదు మొబైల్ టీంలు, రెండు స్పెషల్ టీంలు విస్తృతంగా తిరిగాయి. గతంలో ఎన్నడూ కూడా చూడని విధంగా ఎన్నికలు జరగడం పట్ల ప్రజలు ఓటర్లు ఊపిరి పీలుచుకున్నారు. చిట్లూరు, నల్లగుట్టపల్లి పంచాయతీలోని కొత్తపల్లిం, సూర్యనారాయణపురంలో రాత్రి వరకు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలంలో చెదురు ముదురు ఘటనలు మినహా పశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు వేశారు. చుకున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద చలువ పందిళ్ళు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. చౌటపల్లి పోలింగ్ కేంద్రం 32 లో ఉదయం 11.30 గంటలకు టిడిపి జనరల్ ఏజెంట్ పోలింగ్ కేంద్రంలోకి వస్తూ పోతూ ఉండడంతో వైసిపి ఏజెంట్లు ప్రతిసారి ఎందుకు వస్తావు మాట మాట పెరిగి ఇరు పార్టీల ఏజెంట్ల మధ్య గొడవకు దారి తీసింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. అదనపు ఎస్‌పి హైమా వతి, డిఎస్‌పి శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలు చెదరగొట్టి పోలింగ్ సజావుగా సాగేలా చూశారు. పోలింగ్ కేంద్రాలను టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు.

ఎస్ఆర్‌పురం వద్ద బారులు తీరిన ఓటర్లు

వెదురుకుప్పం: మండలంలో అసెంబ్లీ పార్లమెంటు స్థానాలకు సోమవారం జరిగిన ఎన్నికలు చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. తాసిల్దార్ జయంత్ మీడియాకు చెప్పిన వివరాలు... వెతుకుప్పంలో మొత్తం నాలుగు రోడ్లు ఉన్నాయి. 41 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాము. 246 మంది సిబ్బంది విధులలో ఉన్నారు. సుమారుగా 80% పోలింగ్ జరిగింది. మాంబేడు, జక్కదొన, తిరుమలయ్య పల్లి పంచాయతీలలో ఓట్లు వేసేటందుకు ఓటర్లు ఇబ్బంది పడ్డారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కబెట్టారు. మాంబేడు పోలింగ్ కేంద్రం దగ్గర మండుటెండను సైతం లెక్కచేయకుండా ఓట్లు వేసేందుకు క్యూ లైన్ లో నిలుచున్నారు.

చిత్తూరులో అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ

సుబ్బయ్య గుంటలో వైసిపి దాడి

- పదుల సంఖ్యలో గాయాలు
- పట్టించుకోని రేణిగుంట సీఐ

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట మండలం ఆర్ మల్లవరం పంచాయతీ సుబ్బయ్య గుంట గ్రామంలో బూత్ నెంబర్ 146 ,147 లో చోటుచేసుకున్న స్వల్ప ఘర్షణ కాస్త తీవ్ర దాడికి దారి తీసింది. పోలింగ్ జరుగుతున్న ఆ బూత్ ల ముందు వైసీపీ నేతలు ఆవుల వెంకటరెడ్డి, ఆవుల హరి క్యాంపెయిన్ చేస్తున్న నేపథ్యంలో వారిని అడ్డుకున్న తెలుగుదేశం పార్టీ రేణిగుంట మండల మాజీ అధ్యక్షులు పి చిన్నారెడ్డి పై దాడి చేశారు. ఒక్కసారిగా పిడి గుద్దులు గుద్దుతూ, తలపై రాతితో తీవ్రంగా దాడిచేశారు. అక్కడే ఉన్న టిడిపి నాయకులు గుండాల్ రెడ్డి తేజ, నరసింహారెడ్డి, లక్ష్మీదేవిలు వైసిపి ఆగడాలను ప్రశ్నించడంతో వీరిపైనా వైసిపి గుండాలు దాడికి పాల్పడ్డారు. దాడి విషయంపై రేణిగుంట సిఐకి సమాచారం ఇచ్చినా సకాలంలో స్పందించకపోగా నిర్లక్ష్యంగా దురుసుగా వ్యవహరిస్తున్నారంటూ బాధితులు వాపోయారు. సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో సుబ్బయ్య గుంట గ్రామస్తులపైకి 150 మంది రౌడీ మూకతో వైసీపీ నేతలు దాడికి మరో మారు పాల్పడ్డారు . మహిళలు పిల్లలని చూడకుండా అత్యంత పాశవికంగా దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది.

చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు

గుడిపాల్లో కత్తిపోట్లు
జీడి నెల్లూరు, కుప్పం, పుంగనూరులో అదే పరిస్థితి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

సార్వత్రిక ఎన్నికలను అధికార, ప్రతిపక్షం సవాలుగా తీసుకోవడంతో జిల్లాలోని అనేక పోలింగ్ బూత్‌ల్లో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండికృష్ణాపురంలో ఇద్దరు వైసిపి కార్యకర్తలు కత్తపోట్లకు గురైయ్యారు. చిత్తూరులోని మూడు పోలింగ్ బూత్‌లో టిడిపి, వైసిపి అభ్యర్థులు గొడవ పడ్డారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో కార్వేటినగరంలో టిడిపి అభ్యర్థి థామస్, డిప్యూటీ సిఎం నారాయణస్వామి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పుంగనూరులో పోలింగ్ ఏజెంట్లు కిడ్నాప్‌కు గురైయ్యారు. కుప్పంలో వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. జిల్లాలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ చిన్నచిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాతంగా ముగిసింది.

గుడిపాల మండలంలో వైసిపి టిడిపి నేతల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో ఇద్దరు వైసిపి కార్యకర్తలు గాయపడ్డారు. ఓ వృద్ధురాలు ఓటు వేసే విషయంలో తెలుగుదేశం, వైసిపి కార్యకర్తల మధ్య ఈ గోడవ చోటు చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మణికర తెలియజేశారు. దాడికి పాల్పడ తెలుగుదేశం కార్యకర్తలు చంద్ర, సుబ్బానాయుడున్ని అదుపులోకి తీసుకొని 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. గుడిపాల మండలం మండికృష్ణాపురం పోలింగ్ బూత్‌లో తెలుగుదేశం కార్యకర్తలు చంద్ర, సుబ్బానాయుడు ఓ వృద్ధురాలిని ఓటు చేసేందుకు పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చారు. వృద్ధురాలికి ఓటు లేదంటూ వైసిపి పోలింగ్ ఏజెంట్ సురేష్, రమేష్‌లు వాధించారు. దీంతో తెలుగుదేశం, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ వాతారణం చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. ఈక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు చంద్ర, సుబ్బానాయుడు కత్తులతో దాడి చేసి వైసిపి ఏజెంట్ సురేష్, కార్యకర్త రమేష్‌లకు గాయాలయ్యాయి. సురేష్‌కు పొట్టపై బలమైన కత్తిగాయం కాగా రమేష్‌కు చేతిపై గాయం కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుడిపాల మండికృష్ణాపరం ఘటన చోటు చేసుకోవడంతో హుటాహుటిన జిల్లా ఎస్పీ మణికర, నియోజవర్గ రిటర్నింగ్ అధికారి జేసి శ్రీనివాసులు పోలింగ్ బూత్‌ను పరిశీలించి పోలింగ్ సజావుగా జరిగేలా పోలిస్ భద్రతను పెంచారు.

చిత్తూరులో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

చిత్తూరు మిట్టూరు పోలింగ్ బూత్ నెంబర్ 72, 73,74,75లో వైసిపి ఏజెంట్లుగా వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారంటూ తెలుగుదేశం జర్నల్ ఏజెంట్ సికె బాబు పోలింగ్ సిబ్బందిని ప్రశ్నంచారు. ఆదే సమయంలో వైసిపి అభ్యర్థి విజయానందరెడ్డి అక్కడి రావడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, వన్‌టౌన్ సిఐ విశ్వనాధరెడ్డిలు సర్ధిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. జిల్లా విద్యాశాఖ సమీపంలోని పోలింగ్ బూత్‌లో వైసిపి ఏజెంట్ టిడిపి కార్యకర్తలపై దాడి చేయడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు అక్కడి చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ రోడ్డుపై తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ టిడిపి శ్రేణులు రోడ్డుపై ధర్నాకు ఉపక్రమించారు. వన్‌టౌన్ సిఐ విశ్వనాధరెడ్డి ఇరువర్గాలకు సర్ధిచెప్పడంతో పరిస్థితి చక్కబడింది.

రామ్‌నగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ఘర్షణకు దిగారు. కుప్పం, జీడి నెల్లూరులో ఇరు పార్టీల ఒకరిపై ఒకరు దూషించుకున్నారు. తమిళనాడు నుండీ రౌడీలను తీసుకొచ్చారంటూ టిడిపిపై వైసిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుప్పంలో తోపులాట చోటు చేసుకుంది. పుంగనూరులో ఏజెంట్లు మిస్సింగ్ ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు ఏజెంట్లను వెతికి తీసుకొచ్చారు. పుంగనూరులో ఎన్నికల విధుల్లో అసత్వం కారణంగా అధికారులు సస్పెండ్‌కు గురైయ్యారు.

స్వల్ప ఉద్రిక్తతల మధ్య పోలింగ్..!

రామకుప్పం: మండలంలో స్వల్ప ఉద్రిక్తతతో, చెదురు మోదురు ఘటనల నడుమ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ 8.30 గంటలకు విజలాపురంలో ప్రారంభమైంది. కొన్నిచోట్ల ఈవిఎంలు మొరారించడంతో ఆలస్యమైంది. ననియాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్ కాన్వాయ్‌కి టిడిపి కార్యకర్తలు అడ్డంగా ఉన్నారని గన్‌మాన్ దురుసుగా ప్రవర్తించాడు. సింగసముద్రంలో టిడిపికి ఎక్కువ పోలింగ్ జరుగుతుందని పోలింగ్ కేంద్రంలో టిడిపి, వైసిపి నేతలు, కార్యకర్తలు రాళ్లు, చేర్లతో దాడి చేసుకున్నారు. దాడిలో సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, వడివేలకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. దీంతో టీడీపీ నేతలు కార్యకర్తలు పోలింగ్ కేంద్రం ఎదుట ఆందోళన చేశారు. కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది రంగప్రవేశం చేసి ఆందోళన కారులను చదరగొట్టారు. పెద్దగెరిగపల్లి, ఆరిమనిపెంట, పంద్యాలమడుగు, గౌరివిమాకులపల్లి, బందార్లపల్లి తదితర గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో స్వల్పంగా ముదిరి ఉద్రిక్తతకు దారి తీసింది. పలు చోట్ల సాయంత్రం ఆరు గంటల దాటిన పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. మండు టెండను సైతం లెక్కచేయక... ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని క్యూలో నిలబడ్డారు.

ఎస్‌వి సెట్‌కు చేరిన ఈవియంలు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్

ఈవియంలు మరియు ఎన్నికలకు సంబంధించి మెటీరియల్స్‌లను సంబంధిత కౌంటర్‌లలో జాగ్రత్తగా అందజేయాలని జాయింట్ కలెక్టర్ మరియు చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం

రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల 2024లో భాగంగా సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహణ పూర్తి అయ్యి తిరిగి ఎస్‌వి సెట్ స్ట్రాంగ్ రూమ్స్ ఈవియంలు చేరుకున్నాయి. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 9 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవియంలు మరియు ఎన్నికల కు సంబంధించి మెటీరియల్స్‌ను సంబందిత కౌంటర్‌లలో జాగ్రత్తగా అందజేయాలని సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, పిఓలను ఆదేశించారు.

చిత్తూరు, పూతలపట్టు, గంగాధర్ నెల్లూరు, పుంగనూరు నియోజకవర్గాలకు సంబందించిన ఈవియంలు సోమవారం రాత్రికి స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి,సెక్టోరియల్, రూట్ ఆఫీసుర్లు, పిఓలు, ఏఓయ్‌ఓ లు తదితరులు పాల్గొన్నారు.